# నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ టెలికాం ఎంప్లాయీస్ - బి.ఎస్.ఎన్.ఎల్.

(రిజిష్టర్ నెం. 4906,తేది.17-09-2001 )

తెలంగాణ సర్కిల్ బ్రాంచ్,

డోర్ నెం. 3-4-1013/9, టెలికం హౌస్, హైదరాబాద్ - 500 027.సెల్.9440064440


సర్క్యులర్ నెం.23/2023 **కృతజ్ఞతలు** తేది. 10-08-2023

**డియర్ కామ్రేడ్స్,**

3వ వేజ్ రివిజన్ రాకపోవటానికి కారణం యూనియన్ (గుర్తింపు కల్గిన)లు మరియు రిటైర్డ్ అయిన నాయకులు, కారణం అని చాలా ప్రచారాలు జరుగుచున్నవి. స్టాగ్నేషన్ రావడానికి కూడా పై వారే బాధ్యులను సోషల్ మీడియాలో చాలా ప్రచారము జరుగుచున్నది. నేను సర్కిల్ కార్యదర్శి అయిన తరువాత కేంద్రంలో జరుగుచున్న తీరు ప్రతి సారి వివరించుచున్నాను. కానీ వాటినేమి లెక్కలోనికి తీసుకోకుండా ప్రచారాలు చేయటం విచారకరము. (1)2018 నుండి (కరోనా కాలము తీసివేస్తే) గుర్తింపు గలిగిన యూనియన్‌లు అందరి సహకారముతో చాలా పోరాటాలు చేశారు. ముగ్గురు మంత్రులు మారిన పరిస్థితులలో మార్పులేదు. దాని తర్వాత వి.ఆర్.ఎస్. రావటము 80000లకు పైగా ఉద్యోగులు వి.ఆర్.ఎస్.లో వెళ్ళడం జరిగింది మీకు తెలుసు అయినా ఉన్న బలముతో పోరాటాల ఫలితముగా వేజ్ కమిటీ ఏర్పడుట జరిగింది. స్కేల్స్‌పై ఒక నిర్ణయానికి కూడా వచ్చాము. కానీ కేంద్ర ప్రభుత్వపు విధానాలు, బి.ఎస్.ఎన్.ఎల్. మేనేజ్ మెంట్ మొండితనము వలన సమస్య పరిష్కరించబడలేదు. వాస్తవము అంతే కానీ సోషల్ మీడియాలో వస్తున్నట్టు ఎన్.ఎఫ్.టి.ఇ., బి.ఎస్.ఎన్.ఎల్. రెండవ గుర్తింపు యూనియన్‌గా యుండి సాధించలేదని తెగ దుమ్మెత్తి పోస్తున్నారు. కానీ మనము బొటా బొటీగా 434 ఓట్లతో గుర్తింపులోనికి వచ్చాము. అయినా మన ప్రయత్నము మానుకోలేదు. మరి స్టాగ్నేషన్‌కు వస్తే 2వ వేజ్ రిజిజన్ జరిగినప్పుడు మనము గుర్తింపులో లేము. ఒప్పందముపై సంతకము చేయలేదు. అయినా ఎన్.ఎఫ్.టి.ఇ. నాయకులను విమర్శించే వారి విజ్ఞతకే వదలి వేస్తాను. ఇప్పుడున్న బి.ఎస్.ఎన్.ఎల్. మేనేజ్‌మెంట్ ఖరాఖండిగా చెప్పుట మీ కందరికి తెలుసు. బి.ఎస్.ఎన్.ఎల్.లో గత మూడేళ్లుగా లాభాలు లేవు. కావున వేజ్ రివిజన్ ఇచ్చుట కష్టమని చెప్పుచున్నది. దానికి ఉద్యోగులు కారణం కాదని చెప్పిన వినటం లేదు. కావున వాస్తవాలు గ్రహించండి. తమకు తోచిన విధంగా సోషల్ మీడియాలో వ్రాసి పరిస్థితిని అడ్డు దారిలోనికి తీసుకువెళ్ళవద్దని విజ్ఞప్తి. మీరు ముందుకు రండి పరిస్థితిని చక్కదిద్దండి, భవిష్యత్ మీకే యుంటుంది. దీనిలో నాకైతే ఇసుమంతైనా సంకోచము లేదు.

ఆదిలాబాద్ జిల్లా 3వ వార్షిక సమావేశము తేది. 11-07-2023 న డి.జి.ఎం. ఆఫీసులోని కాన్ఫరెన్స్ హాల్‌లో కా॥ విలాస్ గారి అధ్యక్షతన జరిగింది. మొదట కా॥ విలాస్ గారు జాతీయ జెండాను ఎగురవేయగా కా॥ రంగనాయకులు గారు ఎన్.ఎఫ్.టి.ఇ. జెండాను ఎగురవేసారు. జిల్లా నలుమూలల నుండి 50 మందికి పైగా సభ్యులు హాజరైనారు. సర్కిల్ అధ్యక్షులు కా॥ బి. సునిత గారు, స॥కా, కా॥ వేణుగోపాల్ సర్కిల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ, కా॥ రంగనాయకులు సర్కిల్ ఉపాధ్యక్షులు, కా॥ సత్యనారాయణ సర్కిళ్ళ స॥కా॥, కా॥ నరేందర్ గారు పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి మరియు ఎ.ఐ.టి.యు.సి. నాయకులు కా॥ విలాస్ గారు హాజరై తమ సందేశాలు ఇచ్చారు. కా॥ సంజయ్ జిల్లా కార్యదర్శి ప్రవేశ పెట్టిన వార్షిక నివేదిక మరియు జమా ఖర్చుల పట్టికను సభ ఆమోదించినది. ముఖ్యంగా ఆదిలాబాద్‌లో గ్రూప్ "డి" అభ్యర్థుల ట్రాన్స్‌ఫర్లు జరుగుట లేదని విచారణ వ్యక్తము చేశారు. సర్కిల్ అధ్యక్షులు మాట్లాడుతూ ఐక మత్యము లేకుంటే మనమేమి చేయలేమని ఖరాఖండిగా చెప్పారు. స॥కా॥ మాట్లాడుతూ ఆల్ ఇండియా సమస్యలైన వేజ్ రివిజన్, న్యూ ప్రమోషన్ పాలసీలపై వివరణ ఇచ్చారు. స్టాగ్నేషన్‌లకు కారణాలు వివరించారు. ఆదిలాబాద్ వారు వచ్చిన అతిధులను శాలువ మరియు బొకేతో సత్కరించారు. 2023-2025 సం॥నికి గాను కా॥ సంజయ్ గారు అధ్యక్షులుగా, కా॥ ఇ. నర్సింలు జె.ఇ. గారు, జిల్లా కార్యదర్శి గా, కా॥ కె. రమేశ్ టి.టి. గారు కోశాధికారిగా, ఏకగ్రీవంగా ఎన్నికైనారు. కా॥ సంజయ్, జిల్లా అధ్యక్షుల వందన సమర్పణతో సమావేశము ముగిసింది.

కామ్రేడ్ వరంగల్ మరియు సంగారెడ్డి సమస్యలు ఒక కొలిక్కి వచ్చినవి ఇంకా ఒకటి రెండు మిగిలియున్నవి. మనము తలపెట్టిన ట్రేడ్ యూనియన్ కార్యక్రమము ఒక వ్యక్తి గుర్తించి కాదు. సర్కిల్ ఆఫీసు 2018 లో ఇచ్చిన ట్రాన్స్‌ఫర్ పాలసీ ని అమలు చేయమన్నాము. కానీ జిల్లా అధికారులు దానిని వారికి తోచిన విధంగా చిత్రీకరించారు. విచారకరము. ఇది వరకు

కూడా 10% రిక్వెస్ట్ ట్రాన్స్‌ఫర్‌లు ఇవ్వాలని అర్డర్‌లున్నా ఇవ్వలేదు. ఆదే విధంగా రూలులో లేని విధంగా 54 సం॥ల వయస్సు వచ్చిన వారికి ట్రాన్స్‌ఫర్లలో మినహాయింపు ఇచ్చారు. దానిని వ్యతిరేకించి సరిచేయించాము. ఇవి రెండు వరంగల్‌లో జరిగినవి. ఏది ఏమైనా అధికారులు ఆర్డర్లు చదవకుండా "పిక్ అండ్ చ్యూస్ బెసిస్"లో చేసే దానిని వ్యతిరేకించాము, గుర్తించాలి. గత నెల నుండి సర్కిల్ యూనియన్ రెండు జిల్లాలో జరిగిన అవకతవకలపై స్పందించి పని చేసింది. దానికి మీరందరు సలహాలు సహకారాలు అందించారు. మీకందరికి విప్లవాభివందనములు. ఎక్కడైనా మెజార్టీ యున్నదా లేదా అన్నది ప్రశ్నకాదు. రూల్ ఈస్ రూల్ రూల్ ఫర్ ఆల్ అని గుర్తెరిగితే సమస్యలు రావు.

తేది. 07-08-2023 న 39వ నేషనల్ కౌన్సిల్ సమావేశాలు 3$^1$/2 సంవత్సరాల తర్వాత శ్రీ అరవింద్ వడ్నేర్కర్ డైరెక్టర్ (హెచ్.ఆర్.) గారి అధ్యక్షతన సానుకూలంగా 5$^1$/2 గంటల సేపు అన్ని సమస్యలపై చర్చలు జరిగినవి. ముఖ్యంగా సమావేశం మధ్యలో శ్రీ పి.కె. పుర్వార్ సి.ఎం.డి. గారు వచ్చి బి.ఎస్.ఎన్.ఎల్.లో 4 జి తేవడానికి గూర్చి చేస్తున్న చర్యలు మరియు కేంద్ర ప్రభుత్వము బి.ఎస్.ఎన్.ఎల్.కు అప్పచెప్పిన ప్రాజెక్టుల గూర్చి 40 నిమిషాలు ప్రసంగించారు. మంచి పరిణామమే కానీ ఉద్యోలకు సంబంధించి విషయాలపై ఒక్క మాట కూడా మాట్లాడలేదు. ఇది బి.ఎస్.ఎన్.ఎల్. మేనేజ్‌మెంట్ పరిస్థితి గ్రహించాలి.

చర్చల సమయంలో 3వ వేజ్ రివిజన్‌పై గంటన్నర సేపు వాడి వేడిగా చర్చలు జరిగింది. కానీ మేనేజ్‌మెంట్ విధానములో మార్పు లేదు. ముఖ్యంగా డి.పి.ఇ. గైడ్ లైన్స్, పి.బి.టి.లను వివరించి మాటదాటవేసే ప్రయత్నము చేశారు. సభ్యులు అందరు ఏకంగా నిరసన తెలుపగా 2018 లో సాలరీస్‌పై నున్న పరిస్థితిని ఆధారంగా తిరిగి చర్చలు జరుపడానికి ప్రయత్నం చేస్తామన్నారు. కానీ హామీ మాత్రం ఇవ్వలేదు. ఇది వాస్తవం ఇక మిగతా విషయాలకు వస్తే కొత్త ప్రమోషన్ పాలసీపై కమిటీ వేసి పరిశీలిస్తామని చెప్పారు. ఇదే విధంగా ఇంకా రెండు మూడు సమస్యలపై కమిటీలు వేస్తామన్నారు. కావున ఫైనల్ మినిట్స్ వస్తే ఇంకా చాలా తెలుస్తది. ఎందుకంటే మేనేజ్ మెంట్ మొదట ఒకటి చెప్పి అర్డర్లు ఇంకోరకంగా ఇస్తున్నారు. అది ఈ మధ్యలో చూస్తున్నాము. ఒ.ఎ. లెవల్ వరకు కౌన్సిల్లు నిర్వహిస్తామని, అకామిడేషన్ కూడా ఇస్తామని చెప్పారు. ఇదే విధంగా ఇమ్యూనిటీ పై కూడా ఇప్పుడున్న పరిస్థితి కొనసాగుతుందని చెప్పారు. తొందరలో వీటికి సంబంధించిన ఆర్డర్లు ఇస్తామన్నారు, వేచి చూడాలి. రూల్ -8/ రూల్ -9 ట్రాన్స్‌ఫర్‌లపై వివరణ ఇస్తామని చెప్పారు. ముఖ్యంగా టి.ఎస్.ఎం. వచ్చిన క్యాజువల్ మజ్దూర్‌లను రెగ్యులర్ చేయుట, వారికి 7వ సి.పి.సి. ప్రకారము వేజెస్ ఇవ్వాలనే దానిపై చాలా చర్చ జరిగింది. 3వ వెజ్ రివిజన్ జరుగనిది మజ్దూర్‌ల వేజెస్‌లలో మార్పు వీలుకాదని చెప్పిన తిరిగి దీనిపై ఒక కమిటీ వేసి దాని సలహా ప్రకారము చేస్తామని చెప్పారు. కొన్ని విషయాలలో లీగల్ ఒపీనియన్ కూడా తీసుకుంటామని చెప్పారు.

ఏది ఏమైనా చర్చల సరళి ప్రారంభమైనది. మంచి జరుగునని ఆశిద్దాము. కానీ కేంద్ర ప్రభుత్వం మరియు బి.ఎస్.ఎన్.ఎల్. మేనేజ్‌మెంట్ పద్ధతులలో మార్పు రానప్పుడు కార్మికులకు న్యాయము జరుగుతుందని చెప్పలేము. ఎవ్వరైనా చెప్పిన అది అభూత కలపనే!

కామ్రేడ్, సర్కిల్ కౌన్సిల్ మినిట్స్ మాకు పంపుచున్నాను. వాటిని చూసి వాటిపై జరుగుచున్న పరిస్థితిని దయచేసి తెలియజేయాలి. అదే విధంగా రాబోయే కౌన్సిల్ సమావేశానికి సమస్యలుంటే మాకు తెలియజేయాలని విజ్ఞప్తి.

**ఎన్.ఎఫ్.టి.ఇ. జిందాబాద్ - బి.ఎస్.ఎన్.ఎల్. జిందాబాద్**

**విప్లవాభివందనములతో...**

మీ విధేయుడు

ఎ. రాజమౌళి

**(ఎ. రాజమౌళి)**

సర్కిల్ కార్యదర్శి

ఎన్.ఎఫ్.టి.ఇ. తెలంగాణ సర్కిల్